Schoolmela
Help Rural Education
WWW.SCHOOLMELA.ORG (NON-PROFIT ORGANIZATION)

# స్కూల్ మేళా సంస్థ క్విజ్ పోటీ - 2023

**ప్రియమైన విద్యార్థులకు, గౌరవనీయులైన ఉపాధ్యాయులకు** ఇదే మా ఆహ్వానం.స్కూల్ మేళా అనే స్వచ్ఛంద సేవా సంస్థ అమెరికా లో స్థాపించబడి, చిత్తూరు జిల్లా గ్రామీణ పేద విద్యార్థుల కోసం 2009 నుండి కృషి చేస్తుంది, సుమారు 2000 మంది పేద విద్యార్థులకు ఉచితము గా పాఠ్య పుస్తకాలు, బట్టలు మరియు ఇతరత్ర చదువు కు కావలసిన అన్నిటిని కొని పంపిణి చేస్తుంది, ఇప్పటి వరకు 15 గవర్నమెంటు హైస్కూల్స్ ని దత్తతు తీసుకొని, శ్రీకాళహస్తి, ఎర్పేడు, తొట్టంబేడు వంటి మండలాల్లో, సుమారు 500 గ్రామాలకి విస్తరించి సేవలు అందిస్తున్నది.మా సంస్థ నమ్మే మూల సిద్ధాంతము "*విద్యా దానం మహా దానం*" మరియు "మానవ సేవయూ మాధవ సేవయే".

## క్విజ్ పోటీ :-

గ్రామీణ విద్యార్థుల తెలివి తేటలను, నైపుణ్యాల్ని వెలుగులోకి తీసుకువచ్చి, వారిలో ఆత్మవిశ్వాసం నింపి వారి మంచి భవిష్యత్ కి బాటలు వేయాలని అనేది మా సంస్థ ప్రయత్నము. ఈ ప్రయత్నములో బాగము గా ఇప్పటికే 2 క్విజ్ పోటీ లను నిర్వహించాము, ఈ సారి ఇంకా ఎక్కువమంది విద్యార్థులకి ఈ అవకాశము ఇవ్వాలని, మీ స్కూల్ కి ఈ ఆహ్వానం ని పంపడమైనది.

ఈ క్విజ్ కి సుమారు 50 గ్రామీణ హైస్కూల్స్ ని ఎంపిక చేసుకొని నిర్వహిస్తున్నాము.ఈ ప్రయత్నము లో మీరూ బాగం పంచుకొని, మన పిల్లలను ప్రోత్సహించి ఈ మంచి అవకాశముని వినియోగించుకో వలసినది గా మా మనవి. భవిష్యత్ లో ఈ క్విజ్ ని జిల్లా మొత్తము విస్తరించాలని, మన జిల్లా విద్యార్థులందరికి ఒక మంచి గుర్తింపు వచ్చే వేదిక ని తయారు చేయాలనేదే మా లక్ష్యం.

## క్విజ్ వివరాలు :-

| | |
|---|---|
| క్విజ్ జరుగు ప్రదేశం | ఐఐటి తిరుపతి క్యాంపస్, ఏర్పేడు |
| క్విజ్ రిజిస్ట్రేషన్ వెబ్ సైటు | http://schoolmela.org/student-quiz-program.php |
| క్విజ్ టీము | మీ స్కూలు నుండి గా ముగ్గురు విద్యార్థులు పాల్గొనవలెను, మీ విద్యార్థులు సమన్వయం, భద్రత మరియు ప్రోత్సహించుట కొరకు ఒక ఉపాధ్యాయుడు తప్పనిసరి గా రావలెను. |
| అవార్డు (ప్రైజు) వివరము | మొదటి అవార్డు (ప్రైజు) - ₹25000, రెండవ అవార్డు (ప్రైజు) - ₹ 15000 మూడవ అవార్డు (ప్రైజు) - ₹ 5000, మరియు పాల్గొన్న అందరి విద్యార్థులకి సర్టిఫికెట్లు ఇవ్వబడును. |
| స్కూలు మేళా టీము ఫోను నంబర్లు | 9949932882, 7842633756, & 9449815035 |

| | |
|---|---|
| క్విజ్ మొదటి దశ (క్వాలిఫయిర్ రౌండు) | ఈ మొదటి దశలో లో ఇద్దరి విద్యార్థులని 20 ప్రశ్నలు (పది అంశాలలో) అడుగుతారు, మీకు వచ్చిన పాయింట్స్ ని మొత్తము స్కోరు గా పరిగణిస్తారు. ఈ దశ రిజిస్ట్రేషన్ చేసుకొన్న ప్రతి స్కూలు టీముకు వివిధ రోజుల్లో (12th Aug to 29th Sept) నిర్వహిస్తారు. |
| క్విజ్ రెండో దశ (ఫైనల్ రౌండు) | ఈ ఫైనల్ దశలో లో ఆ ఇద్దరు విద్యార్థులతో పాటూ మరో విద్యార్థి కూడ కలసి, మొత్తము ముగ్గురు విద్యార్థులు, మొదటి దశ లో టాప్ లో నిలచిన 8 టీము ల తో పోటీ పడి పాల్గొనాల్సి వుంటుంది, ఈ సారి మొత్తము 60 ప్రశ్నలు (పది అంశాలలో) అడుగుతారు, మీ టీము కు వచ్చిన పాయింట్స్ ని మొత్తము స్కోరు గా పరిగణిస్తారు, విజేతలను నిర్ణయనిస్తారు. ఈ రౌండు ని Oct 1st వ తేదీన నిర్వహిస్తాము |

Schoolmela
Help Rural Education
WWW.SCHOOLMELA.ORG (NON-PROFIT ORGANIZATION)

## క్విజ్ రూల్స్ :-

1. పైన తెలిపిన వెబ్సైటు ని ఇంటరునెట్ ద్వార ఓపెన్ చేసి తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోండి, ఒకవేళ ఏమైనా ఇబ్బందులు తలెత్తితే, మీకు ఇచ్చిన ఫోను నంబరులకు ఫోను చేసి సూచనలను తీసుకోండి. మీకు ఇతరత్రా ఏ సందేహములు తలెత్తినను మాకు ఫోను చేసి నివృత్తి చేసుకోవాల్సింది గా మనవి.
2. మొత్తము ఒక స్కూలు నుంచి ముగ్గురు విద్యార్ధులు మాత్రమే పాల్గొనవలెను. ఒక్కో తరగతి నుండి ఒక్కో విద్యార్ధి, మరియు ప్రస్తుతం 8, 9, 10 వ తరగతి చదువుతున్న విద్యార్ధులు మాత్రమే క్విజ్ లో పాల్గొనవలెను. ఒక్క అబ్బాయి మరియు ఒక్క అమ్మాయి తప్పనిసరి గా టీము లో ఉండవలెను.
3. స్కూలు నుండి విద్యార్ధులని మీ ప్రధాన ఉపాధ్యాయులు కానీ, లేదా ఇతర ఉపాధ్యాయులు కానీ (లేదా మీ పూర్తో డిగ్రీ చదివిన విధ్యార్ధి కానీ) నామినేట్ చేసి ప్రోత్సహించవచ్చు. ఆ ఉపాధ్యాయుడు విద్యార్ధుల ని ప్రిపేరు చేయిపించడం, సలహాలు/సూచనలు చేయడం, మీ ప్రయాణ భద్రత ల కోసం మీతో కలసి క్విజ్ వేదికకు తప్పకుండా రావాలి.
4. మీ స్కూలు నుండి విద్యార్ధులు క్విజ్ జరుగు వేదిక కు రావడానికి రెండు క్విజ్ దశ లలోనూ బస్సు చార్జీలు ఇవ్వడము జరుగుతుంది, మీ ప్రయాణము భద్రము గా వుండుటకు తగిన జాగ్రతలు తీసుకోండి, వీలు అయితే విద్యార్ధుల కుటుంబసభ్యులు లో ఒక్కరు రావచ్చు.
5. విద్యార్ధులను క్విజ్ లో ఈ అంశాల లో ప్రశ్నలు అడుగుతారు. 1. పురాణాలు 2. మన దేశం-భౌగోళికం, 3.ఆంధ్ర ప్రదేశ్ భౌగోళికం 4. స్వాతంత్ర పోరాటాలు - వీరులు, 5. భారత చరిత్ర, 6. మన దేశం - క్రీడలు, 7. జనరల్ నాలెడ్జ & కరెంటు అఫైర్స్, 8. ఆవిష్కరణలు, పరిశోధనలు మరియు శాస్త్రవేత్తలు, 9.ప్రపంచ దేశాలు, ప్రధానులు, రాజధానులు మరియు ప్రదేశాలు, 10. ఇతర యాధ్రుచ్చిక అంశాలు
6. స్కూలు మేళా సంస్త ఈ మొత్తము క్విజ్ ని వీడియో రికార్డింగ్ చేసి, పత్రికల మరియు సోషియల్ మీడియా సంస్థల ద్వారా ప్రసారం చేయుటకు సర్వ హక్కులు ని కలిగివుంటుంది.
7. క్విజ్ మొదటి దశ ముగిసిన తరువాత మొత్త మొదట గా నిలిచిన గరిష్టం గా పాయింట్స్ సాధించిన టీములను మాత్రమే ఫైనల్ దశకు పిలవడం జరుగుతుంది, పాయింట్ల విషయం లో తుది నిర్ణయం స్కూల్ మేళా సంస్త దే!
8. అదనం గా, అవసరం అనుకొంటే కొన్ని రూల్స్ క్విజ్ జరగబోయే ముందు స్కూల్ మేళా సంస్థ తెలియజేస్తుంది.

***ధన్యవాదములు***

***స్కూలు మేళా సేవా సంస్థ బృందం***